కృష్ణుడు సూర్యుని వంటివాడు. మాయ అంధకారం వంటిది. కృష్ణుడు ఉన్నచోట మాయ నిలువలేదు.

# భగవద్దర్శన్

హరేకృష్ణ ఉద్యమ పత్రిక  సంపుటి14, సంచిక 7, నవంబర్- 2018, వెల రూ..15/-

## సత్యభామా సమేత శ్రీకృష్ణవిజయం

## కృష్ణకథా శ్రవణము అమృతప్రదాయకం

## వైష్ణవ ఆచార్యుల లీలలు



www.krishna.com

www.bhagavaddarsan.org

Bhagavaddarshan (Telugu) ILLUSTRATED MONTHLY
Published by ISKCON 29-10-2018

Registered with the Registrar of News papers for India under
MAHTEL/2005/15908, Postal Registered No.TRP/99/2017-2019
LICENCED TO POST WITHOUT PREPAYMENT
No.PMGK/RNP/WPP-02/2017-2019

# ఇంటింట శ్రీల ప్రభుపాదుల గ్రంథాలు



## భగవద్గీత యథాతథము (సరళభాషాగ్రంథము)



జీవితంలో విజయాలను సాధించేవాడే ఆనందంలో మునిగి తేలుతుంటాడు. ఏ పోటీలోనూ పాల్గొననివాడికి మనస్సు శాంతిగా ఉంటుందేమో గాని ఆనందంగా ఉండదు. స్కూలుకు పోని పిల్లవాడి మనస్సు ప్రశాంతంగా ఉండవచ్చు, పరీక్షకు వెళ్ళే విద్యార్థి మనస్సు ఉద్విగ్నంగా ఉండవచ్చు. కాని పరీక్షలో ప్రథమ ర్యాంకు రాగానే ఈ రెండవ పిల్లవాడికి పరమానందం కలుగుతుంది, దానితో పరమశాంతి కూడ లభిస్తుంది. అయితే జగత్తులో నిరంతర విజయాలు లభించడము సామాన్య విషయం కానేకాదు. కాని దానిని సాధ్యం చేసే ఒక మార్గం ఉంది. అదే గీతామార్గం. భగవద్గీత మీకు సులభంగా అర్థమయ్యే భాషలో వివరించడానికి వచ్చిందే భగవద్గీత యథాతథము (సరళభాషాగ్రంథము). జీవితంలో సంపూర్ణ విజయాన్ని కోరుకునే మీకు ఉత్తమ నేస్తం, ఉత్తమ మార్గదర్శిని ఈ గ్రంథమే. ఈ గ్రంథం తోడుతో, నిర్దేశంతో మీరు నిశ్చయంగా విజయ లక్ష్యాలను చేరుకుంటారు. వెంటనే మీ దగ్గరలో ఉన్నట్టి ఇస్కాన్ కేంద్రాలలో నుండి ఈ సరళభాషాగ్రంథాన్ని కొనుక్కొని విజయానికి పూలబాట ఏర్పాటు చేసికోండి. విజయోస్తు!

## యుగధర్మమైన హరేకృష్ణ మహామంత్రమును జపించండి.... ఆనందించండి



**పంచతత్త్వ మంత్రము** (కనీసం ఒక్కసారి జపించండి)

**జయ శ్రీకృష్ణ చైతన్య ప్రభు నిత్యానంద**
**శ్రీ అద్వైత గదాధర శ్రీవాసాది గౌర భక్తబృంద**



**హరేకృష్ణ మహామంత్రము**

(ప్రతీరోజు కనీసం 108 సార్లు జపించండి)

జపించండి....

**హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే।**
**హరే రామ హరే రామ రామ రామ హరే హరే॥**

.....ఆనందించండి





మరిన్ని వివరములకు మీ దగ్గరలోని ఇస్కాన్ మందిరాన్ని సంప్రదించగలరు.

**ఇంటింట శ్రీల ప్రభుపాదుల గ్రంథాలు**
**సుఖశాంతులకు బంగారుబాటలు**

**హరేకృష్ణ కమల మందిరం,**
హరేకృష్ణ ల్యాండ్, హరేకృష్ణ రోడ్,
ఫోన్: 9703526677, తిరుపతి-517 507.





**1** గురువారం

రాధాకుండ ఆవిర్భావ దినోత్సవం

**8 గురువారం:** గోవర్ధన పూజ



**7 బుధవారం**

దీప దానం, దీపావళి



**11 ఆదివారం :**

శ్రీల ప్రభుపాద తిరోభావ దినోత్సవం



**16 శుక్రవారం :**

గోపాష్టమి



**19 సోమవారం:**

శ్రీల గౌర కిశోర దాస బాబాజీ తిరోభావ దినోత్సవం,



**23 శుక్రవారం:**

శ్రీ నింబార్కాచార్య ఆవిర్భావ దినోత్సవం

# ఇస్కాన్ ఆలయదర్శనం

ISKCON

# శ్రీశ్రీరాధాదామోదర మందిరం

## ఇస్కాన్ వైజాగ్



శ్రీచైతన్యమహాప్రభువు దక్షిణభారతదేశ యాత్రకు బయలుదేరినప్పుడు విశాఖపట్టణానికి చేరుకోగానే సముద్రాన్ని చూసి ఆయన కృష్ణప్రేమ సాగరంలాగా ఉప్పొంగిందని శ్రీచైతన్యచరితామృతంలో చెప్పబడింది. అటువంటి అద్భుతమైన సాగరతీరంలో వెలసిన ఇస్కాన్ మందిరమే శ్రీశ్రీరాధాదామోదర మందిరం. ఇది సాగర్‌నగర్‌లో ఉంది. చాలా ఏళ్ళ క్రిందటే ఇక్కడ తాత్కాలిక మందిరం ఏర్పాటై ప్రచార కార్యక్రమాలు ఎంతో చక్కగా సాగుతున్నాయి. ఉత్తుంగ తరంగాలతో పొంగే సముద్రాన్ని వీక్షిస్తూ ఎత్తైన ప్రాంతంలో నిర్మించబడుతున్న ఈ మందిరం నిశ్చయంగా వైజాగ్ ప్రజలందరికీ మహోన్నతమైన వరదానమే అవుతుంది. శ్రీల ప్రభుపాదులు వైజాగ్‌కు మొదటిసారిగా విచ్చేసిన సందర్భానికి 50 సంవత్సరాలు నిండే 2022 నాటికి ఆయనకు కానుకగా ఈ మందిరాన్ని ఆవిష్కరించాలని భక్తులు తహతహలాడుతున్నారు. ఈ మందిరంవారు ప్రతీ యేటా చేసే జగన్నాథ రథయాత్ర చాలా పేరు పొందింది. మధ్యాహ్న భోజన పథకాలు, పిల్లలకు ఆధ్యాత్మిక విద్యాబోధన నిమిత్తము పాఠశాల ఈ మందిర అధిష్ఠానము నిర్వహిస్తోంది. చక్కని వసతి గృహము అందరికీ వసతి సౌకర్యాలు కల్పిస్తున్నది. శ్రీశ్రీరాధాదామోదరుడు, శ్రీజగన్నాథబలదేవ సుభద్రలు, గౌరనితాయిలు అందరికీ ఇక్కడ కనులవిందు చేస్తారు. విశాఖపట్టణంలో తప్పకుండ చూడవలసిన పరమపావనమైన మందిరమే ఇస్కాన్ శ్రీశ్రీరాధాదామోదర మందిరం, సాగర్‌నగర్.

హరేకృష్ణ!